

నిరుపేదలకు దుప్పట్లు, పండ్లు అందజేస్తున్న ఉషారామా విద్యార్థులు

## సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

**ఉంగుటూరు, జనవరి 1 (ఆంధ్రజ్యోతి) :** విద్యార్థులు సేవాగుణాన్ని అలవర్చుకుని, సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవటం ద్వారా యువతకు మార్గదర్శకులుగా నిలవాలని తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జీవీకేఎస్‌వీ ప్రసాద్ ఆకాంక్షించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని స్థానిక కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు మంగళవారం రాత్రి, బుధవారం ఉదయం వివిధ ప్రాంతాల్లో రోడ్లపక్క, ఫుట్‌పాత్‌లపై అనాథలుగా పడుకుని వున్న నిరుపేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. గన్నవరం, తేలప్రోలు, రామవరప్పాడు, బెంజిసర్కిల్, వన్‌టౌన్, నూజివీడు, ఉయ్యూరు తదితర ప్రాంతాల్లో సుమారు 300మంది పేదలకు దుప్పట్లు, పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వి.శ్రీహరిబాబు పాల్గొన్నారు.

ఈనాడు
అమరావతి
కృష్ణా
గురువారం జనవరి 2, 2025 5



పెనమలూరు
● పెనమలూరు ● గన్నవరం

# సమాజ సేవలోనే సంతృప్తి

**తేలప్రోలు (గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే:** సమాజ సేవలోనే సంతృప్తి ఉందని గాడి తప్పుతున్న యువత సరైన మార్గం చూపేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. శ్రీహరిబాబు అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విజయవాడ నగరం, నూజివీడు, ఉయ్యూరు పరిసర ప్రాంతాల్లో బస్టాండ్, రైల్వే స్టేషన్, రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న ఒంటరి పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. సుమారు 500 దుప్పట్లు పంపిణీ చేసినట్లు విద్యార్థులు తెలిపారు. ఏర్పాట్లను డా. శ్రీహరి పర్యవేక్షించారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న విద్యార్థినులు

సాక్షి
కృష్ణాజిల్లా
గురువారం । 2 । జనవరి । 2025



# సేవాగుణంతో సమాజానికి మేలు

**ఉంగుటూరు:** యువత సేవాగుణం అలవర్చుకోవడం వల్ల సమాజానికి మేలు జరుగుతుందని ప్రిన్సిపాల్ జీవీకేఎస్వీ ప్రసాద్ అన్నారు. ఉషారామ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నూతన సంవత్సరం పురస్కరించుకుని మంగళవారం రాత్రి పలు గ్రామాల్లో రోడ్డు పక్కన నిరుపేదలకు దుప్పట్లు, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. తేలప్రోలు, గన్నవరం, బెంజిసర్కిల్, రామవరప్పాడు, వన్‌టౌన్, నూజివీడు, ఉయ్యూరు తదితర గ్రామాల్లో 300దుప్పట్లు పంచి పెట్టారు. నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థులు సేవాగుణంతో పేదలకు దాతృత్వం చాటుకోవడం అభినందనీయమని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ వి.శ్రీహరిబాబు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.



దుప్పట్లు అందజేస్తున్న ఉషారామ విద్యార్థినులు